తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
21 మే 2026
పేజీలు : 8
Follow :



## పోయిన లారీ రాకపాయే వడ్లేము ఎండుతుండే

### లబోదిబోమంటున్న రైతులు

**నాంపల్లి,మే 20 (జనంసాక్షి)**
అమ్మ పోతే అడవి కొనబోతే కొరివి అన్నట్లుగా ఉంది అన్నదాతల పరిస్థితి. మరిన్ని వివరాల్లోకి వెళితే నాంపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో రోజుల తరబడి మార్కెట్లో వరి ధాన్యము పోసి రోజుల తరబడి నిరీక్షణ చేసిన కొనే నాధుడే కరువైనాడు. అరకొర లారీలతో ధాన్యము ఎత్తుతుంటే పోయిన లారీ తిరిగి ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి రైతులు పనులన్నీ పక్కకు పెట్టి ధాన్యం అమ్ముకోవడానికి రోజుల తరబడి దాన్యం కుప్పలు కావలి ఉంటూ ఎప్పుడు కొంటారు అని ఒకరికొకరు గుసగుసలాడుకుంటూ ఎండ వేడిమి కి తట్టుకొని నిరీక్షించిన ఫలితం లేక శాపనార్ధాలు పెట్టుకుంటూ , కేసీఆర్ హయంలో రైతులం రాజుల బతికినం అనుకుంటూ రోజు తిరిగి ఇంటికి వెళ్లే వాళ్లు కొందరు కాగా కొందరు కాపలా ఉంటూ రాత్రింబవళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోగా వరుణ దేవుడు ఎప్పుడు ఏమి చేస్తాడో తెలియక బిక్కుబిక్కుమంటూ మనోవేదన పడుతున్నారు.రైతులు వడ్లు తెచ్చి,రోజుల కొద్ది ఎండబెట్టి తేమశాతం వచ్చిన తరవాత తూకం వేసి బస్తాలు నింపిన కానీ వడ్లు లారీ లో పడేదాకా రైతు బాధ్యత అన్న నిబంధనలతో లారీలు రాక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే ప్రభుత్వం ఎక్కువ లారీలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.



### విద్యుత్ సమస్యలను పరిష్కరించాలనీ

## గ్రామస్తులు ధర్నా

**సంస్థాన్ నారాయణపురం మే 20 (జనంసాక్షి):**
గ్రామంలో ఎదుర్కొంటున్న తీవ్ర విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చిల్లాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు గ్రామ సర్పంచ్ రామ నర్సయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు, రైతులు ధర్నా నిర్వహించారు.చిల్లాపురం గ్రామానికి ప్రత్యేక విద్యుత్ ఫీడర్ లేకపోవడం వల్ల నిరంతరం లో-వోల్టేజ్ సమస్యలు వస్తున్నాయని, దీనివల్ల రైతుల మోటార్లు కాలిపోయి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరిలో పలుచోట్ల కరెంట్ స్తంభాలు విరిగి, కూలిపోయే స్థితిలో ప్రమాదకరంగా ఉన్నాయని, వీటిపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, తమ సమస్యలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం సబ్ స్టేషన్ అధికారులకు గ్రామ పంచాయతీ తరపున వినతిపత్రం అందజేశారు.



## ధాన్యం కొనుగోలులో రైతులు ఆందోళన చెందొద్దు

### చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మే 20 (జనంసాక్షి):**
రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పిల్లాయిపల్లి రైస్ మిల్లు, జూలూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియపై రైతులు, అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లారీలు, హమాలీల కొరత సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని, ధాన్యం డబ్బులు 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హరికృష్ణ, డీఎస్ఓ రోజా, మండల వ్యవసాయ అధికారి శైలజ, డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, జూలూరు పీఏసీఎస్ చైర్మన్ అందేల లింగం యాదవ్, సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, సుర్వి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


### విద్యుదాఘాతంతో దగ్ధమైన ఆయిల్ ఫామ్ తోట

## భారీగా ఆస్తి నష్టం

- ○ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో రైతు తీవ్ర మనోవేదన
- ○ ఒకే విద్యుత్ స్తంభానికి గజిబిజిగా వైర్ల కలెక్షన్
- ○12 ఎకరాల ఆయిల్ ఫామ్ తోట దగ్ధంతో కన్నీటి పర్యంతమైన రైతు



**కొండమల్లేపల్లి, మే 20 (జనంసాక్షి):**
విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఆయిల్ ఫామ్ తోట దగ్ధంతోపాటు భారీగా ఆస్తి నష్టం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో కర్నాటి సైదులు అనే రైతుకి తీవ్ర ఆస్తి నష్టం జరిగింది.ఎకరాకు సుమారుగా 5 నుండి 10 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లింది. నేరేడుగొమ్ము మండలం పేర్వాల గ్రామ శివారులో బుధవారం విద్యుదాఘాతంతో సుమారు 14 ఎకరాలలోని ఆయిల్ ఫామ్ తోట దగ్ధమైంది. తోట మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాల నుండి పైన హై టెన్షన్ వైరు కింది నుండి వ్యవసాయ బోర్లకు వెళ్లే వైర్లు ఉండడంతో ఇక్కడ తరచూ విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతున్నట్లు రైతులు చెప్పారు. బుధవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో పేర్వాల గ్రామానికి చెందిన రైతులు కర్నాటి సైదులు, కర్నాటి పద్మలకు చెందిన నాలుగు సంవత్సరాల వయస్సు గల 11.20 ఎకరాలలోని ఆయిల్ ఫామ్ తోట దగ్ధమైంది. పక్కనే ఉన్న జైపాల్ రెడ్డి అనే రైతుకు చెందిన రెండు ఎకరాలలోని ఆయిల్ ఫామ్ తోట దగ్ధమైంది. వెంకటయ్య అనే మరో రైతుకు చెందిన పైపులు, ఇతర వ్యవసాయ పరికరాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. విషయం తెలిసిన వెంటనే పతంజలి ఆయిల్ ఫామ్ సంస్థకు చెందిన ఉద్యోగి బొడ్డుపల్లి శేఖర్ ఘటనా స్థలానికి చేరుకొని పంట నష్టం వివరాలను సేకరించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే తమ ఆయిల్ ఫామ్ తోటలు అగ్నికి ఆహుతి అయ్యాయని రైతులు కర్ణాటక సైదులు, పద్మ లు ఆరోపించారు. అధికారులు తక్షణమే నష్ట వివరాలను సేకరించి ఆదుకోవాలని వారు రెవిన్యూ, విద్యుత్, ఉద్యానవన శాఖ అధికారులను కోరారు. వేసవికాలంలో ఈదురు గాలులకు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం తోడవ్వడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.





# గుర్రంపోడు కస్తూర్బా విద్యాలయంలో ప్రవేశాల ప్రారంభం

### 6, 7, మరియు ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్స్ తరగతుల్లో సీట్లు

### ఉచిత పుస్తకాలు, దుస్తులు, మరియు కరాటే శిక్షణ:ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ వెల్లడి

**గుర్రంపోడు, మే 20(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో రెండు వేల ఇరవై ఆరు – ఇరవై ఏడు (2026–27) విద్యా సంవత్సరానికి గాను వివిధ తరగతుల్లో ప్రవేశాలు ప్రారంభమైనట్లు విద్యాలయం ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తమ విద్యాసంస్థ పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు.సీట్ల వివరాలు:ఈ విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 20 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ (11వ తరగతి) కంప్యూటర్ సైన్స్ కోర్సు నందు 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని, అర్హులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉచిత వసతులు ? రక్షణ:విద్యాలయంలో అనుభవజ్ఞులైన, అర్హులైన ఉపాధ్యాయులు మరియు అధ్యాపకుల బృందం చేత బోధన సాగుతుందని విజయశ్రీ వివరించారు. చేరిన విద్యార్థినులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, మరియు దుస్తులు (యూనిఫాం) అందిస్తామన్నారు. సాంప్రదాయ విద్యతో పాటు కంప్యూటర్ శిక్షణ, హస్తకళల (క్రాఫ్ట్) విద్యలో ప్రత్యేక తర్ఫీదు ఇస్తామన్నారు. ప్రస్తుత సమాజంలో బాలికల రక్షణను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేకంగా 'కరాటే' లో ఆత్మరక్షణ శిక్షణ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిర్దేశించిన పట్టిక (మెనూ) ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లలను కస్తూర్బా విద్యాలయంలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ పిలుపునిచ్చారు.




# అప్పటికి.. ఇప్పటికీ.. ఎప్పటికి.. పేదల పార్టీ కమ్యూనిస్టు పార్టీనే ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**నాంపల్లి,మే 20 (జనంసాక్షి)**
మే డే వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలో గల దేవత్ పల్లి, ముష్టిపల్లి, బండ తిమ్మాపురం, సుంకిశాల గ్రామాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అరుణ పతాకాన్ని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం ఆవిష్కరించారు.అదేవిదంగా శుంకిశాల గ్రామ శాఖ నందు సిపిఐ పార్టీ కార్యాలయాన్ని పునర్ ప్రారంభించి ఎమ్మెల్సీ మాట్లాడారు. పేదల పక్షాన పోరాడేది ఎర్ర జెండా,100 సంవత్సరాల సందర్భంగా భారతదేశంలో ప్రపంచంలో అనేక మార్పుల కోసం అనేక ఉద్యమాలకు సారథ్యం వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంలో దాదాపు మూడు నాలుగు లక్షల మందితో కవాతు నిర్వహించి నగరబోడ్డున సభ నిర్వహించడం జరిగింది. అనేక పోరాటాలు 50 సంవత్సరాల నాడు చాలామందికి పేద వాళ్లకు భూములు లేవు కొంతమంది దగ్గరనే భూములు ఉన్నాయి. ఆనాడు దున్నేవాడిదే భూమి కావాలని నిలబెట్టినటువంటి జెండా ఎర్ర జెండా. పోలీస్ పటేల్ పట్వారిలు దొరల ముందల చెప్పులు వేసుకోలేకపోయే జనాన్ని ఆత్మ గౌరవంతోనే నిలబట్టినటువంటి పార్టీ ఎర్ర జెండా దళితులని వెనుకబడిన వర్గాల మీద దాడులు చేస్తే ఆనాడు ఎర్రజెండా పార్టీ ఆత్మగౌరవం నిలిపి బందూక్ పట్టించి, దున్నేవాడికే భూమి కావాలని, గీసే వాడికే చెట్టు కావాలని అన్యాయాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి పేద వర్గాల హక్కుల కోసం ఎర్రజెండా నాయకత్వాన్ని నల్లగొండ జిల్లా ఎర్ర కొండగా మారిపోయిందని అన్నారు. పోరాటానికి కేంద్రమైనటువంటి పార్టీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మంది అమరుల రక్తంతోని ఎర్ర జెండా పార్టీ ఎరుపు అయింది. భూస్వాములకు వ్యతిరేకంగా దొరలకు వ్యతిరేకంగా అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడినటువంటి యోధుల స్తూపాలు మనకు కనబడుతున్నాయి. కొందరు వ్యక్తులు ఎర్రజెండా పని పార్టీ పని అయిపోయిందని ఇక ఎర్రజెండా లేదు అని మనం కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీకి పోవాలని అనేకమంది రాజకీయ పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ ఉండదని కొంతమంది రాజకీయ మూర్ఖులు అంటున్నారు. కష్టజీవుల కోసం నీతి న్యాయం కోసం పేదవాళ్ల కోసం పోరాటం చేసేది ఎర్రజెండా పార్టీ. శాసనసభల్లో పేదవాళ్ల సమస్యల పట్ల మాట్లాడే నాయకులు కరువయ్యారు. మన ప్రాంతంలో మంచి వ్యవసాయ భూములు ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనమండలి సభ్యులుగా చట్టసభలలో 70 కోట్లు 80 కోట్లు 100 కోట్లు పెట్టి గెలుస్తున్న సందర్భంలో ఒక కమ్యూనిస్టు పార్టీగా ఒక రైతు బిడ్డగా సామాన్య ఒక గ్రామీణ ప్రాంతంకి పల్లెటూరు నుండి నేను కమ్యూనిస్టు పార్టీ శాసనమండలి సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకను ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలపక్షంగా చేనేత కార్మికుల పక్షంగా నిలబడి ఎర్ర జెండా పార్టీ అవనిత్యాన్ని పేదవర్గాల కష్టసుఖాల్లో నిలబడతానని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాడు పెట్రోలు డీజిల్ చార్జీలు ఎంత ఉన్నాయంటే 50 రూపాయలు, నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. బిజెపి పార్టీ ధర్మం పేరిట అనేక రకాల ప్రగల్భాలు పలుకుతూ రాజ్యమేలుతుంది. ఉపాధి హామీ చట్టం పేదవాళ్లందరికి, గిరిజన తండాలకు, ఆదివాసీలకు ఉపాధిని తీసుకు వచ్చింది బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసి దాని తీరు మార్చి నిధులు తగ్గిస్తాం అదేవిధంగా రైతు వ్యవసాయ చట్టాలు మారుస్తున్నారు, ఇప్పటికే వడ్లు వరిదాన్య కేంద్రాల్లో నిలిచిపోతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు 2500 ఇవ్వడంలో పెన్షన్లు, వరి ధాన్య కేంద్రాలలో వడ్లు కొనడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, ప్రజానాట్య మండలి అధ్యక్ష కార్యదర్శులు జనం పాట జగన్, చెల్లం పాండురంగారావు, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, గిరి స్వామి,ఋషిపాక యాదయ్య, కాను గుల మహేష్, గ్రామ శాఖ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.



# నందికొండ ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ గా రవీందర్ రెడ్డి

**నాగార్జునసాగర్ మే 20 ( జనంసాక్షి )**
నందికొండ మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ గా హాలియా మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి మంగళవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ అశోక్ రెడ్డి నెల రోజుల పాటు సెలవుపై వెళ్లడంతో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. అందరి సహకారంతో నందికొండ పురపాలక సంఘం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# ఘనంగా గుర్రం సత్యానారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట(జనంసాక్షి):**
బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు , కార్యకర్తలు, అభిమానులు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి భవిష్యత్ లో రాజకీయంగా , వ్యాపారపరంగా మరింత అభివృద్ధిలోకి రావాలని అన్నారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# రూ.4.48 లక్షలతో యూజీడీ నిర్మాణ పనులకు శ్రీకారం

### 25వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి రవికుమార్

భువనగిరి, మే 20 (జనం సాక్షి)
భువనగిరి పట్టణంలోని 25వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో చేపట్టనున్న అంతర్గత మురికి కాలువ (జఉఆ) నిర్మాణ పనులకు బుధవారం ఘనంగా శ్రీకారం చుట్టారు.స్థానిక డాక్టర్ కూరపాటి దేవేందర్ నివాసం వద్ద రూ.4.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న యూజీడీ నిర్మాణ పనులను భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాలువల సమస్యల పరిష్కారంతో ప్రజలకు ఇబ్బందులు తగ్గి పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే చంద్ర ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు బెండ స్వరూప లాల్ రాజ్, మున్సిపల్ ఇంజనీర్ వై కొండల రావు, సహాయక ఇంజనీర్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మృతుడి కుటుంబానికి ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అండ

○ మృతుని కుటుంబానికి 20 లక్షల చెక్కు అందజేత
○1000 ప్రీమియంతో రూ.20 లక్షల బీమా

**మర్రిగూడ,మే 20(జనం సాక్షి)**
నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం అజ్జిలాపురం గ్రామానికి చెందిన మాదగోని వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా, ఆయనకున్న ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ 'పర్సనల్ యాక్సిడెంటల్ పాలసీ' ద్వారా రూ. 20,00,000 (ఇరవై లక్షల రూపాయలు) క్లెయిమ్ మంజూరైంది. ఎస్‌బీఐ మాల్ బ్రాంచ్ అధికారులు మృతుడి భార్య, నామినీ అయిన మాదగోని లక్ష్మీదేవికి బీమా మొత్తానికి సంబంధించిన చెక్కును బుధవారం అందజేశారు. రూ1000 వార్షిక ప్రీమియంతో రూ.20 లక్షల వరకు, రూ.3000 ప్రీమియంతో రూ.60 లక్షల వరకు ప్రమాద బీమా కవరేజీ లభిస్తుందని బ్యాంక్ అధికారులు తెలిపారు. చాలామంది ఖాతాదారులకు ఈ సౌకర్యంపై అవగాహన లేదని, దురదృష్టవశాత్తు కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఈ బీమా కొండంత అండగా నిలుస్తుందని వివరించారు.ప్రతి ఒక్కరూ తమ బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించి ఖాతాకు బీమా రక్షణ ఉందో లేదో సరిచూసుకోవాలని, లేకపోతే వెంటనే పర్సనల్ యాక్సిడెంటల్ పాలసీ తీసుకొని కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బాలస్వామి, సర్వీస్ మేనేజర్ మోసెస్, బ్యాంక్ సిబ్బంది ప్రియ, సావంత్ మరియు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి శ్రీకాంత్ కోరె పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో పదవుల భర్తీ

ఎస్సీ విభాగం పదవుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**భువనగిరి, మే 20 (జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ప్రజాస్వామ్య పద్ధతిలో గుర్తింపు కల్పిస్తూ పార్టీ పదవులను భర్తీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎస్సీ విభాగంలో పనిచేయడానికి ఆసక్తి గల నాయకులు, కార్యకర్తలు గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు భువనగిరి పట్టణంలోని న్యూ వివేరా సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి హాజరై తమ దరఖాస్తులు సమర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ మందుల సూర్య కిరణ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ తదితర ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీలో పైరవీలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయిలో శ్రమించిన కార్యకర్తలకు, ప్రజల్లో పనిచేసిన నాయకులకు సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో "సంఘటన్ సృజన అభియాన్" కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకుని సమర్థులైన నాయకత్వాన్ని ఎంపిక చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ విభాగం నాయకులు, కార్యకర్తలు, ఆసక్తి గల యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ డీసీసీ అధ్యక్షులు అండ్ సంజీవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.



# టైలర్ వృత్తిపై ఆధారపడిన మేరు మహిళలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

"స్వింగ్ మిషన్ టు ఉమెన్" పథకంలో మేరు కుల మహిళలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**భువనగిరి, మే20 (జనంసాక్షి)**
టైలరింగ్ వృత్తినే జీవనాధారంగా చేసుకుని కుటుంబాలను పోషిస్తున్న మేరు కుల మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న "స్వింగ్ మిషన్ టు ఉమెన్" పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘం నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం భువనగిరిలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సంఘం ప్రతినిధులు, తెలంగాణ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి వెయ్యి చొప్పున బీసీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో నిజంగా టైలరింగ్ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న మేరు కుల మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మేరు కులానికి చెందిన అనేక కుటుంబాలు తరతరాలుగా టైలరింగ్ వృత్తినే ఆధారంగా చేసుకుని జీవిస్తున్నాయని, మహిళలు ఆర్థికంగా



నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు ఎంతో ఉపయోగకరమవుతాయని తెలిపారు. అర్హులైన మహిళలకు పారదర్శకంగా పథకం అమలు చేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మేరు కుల మహిళలకు టైలరింగ్ ప్రధాన జీవనాధారమని, వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమస్యపై సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘం అధ్యక్షులు కాటారం భాస్కర్, ప్రధాన కార్యదర్శి కొట్టూరి రాజమల్లప్ప, కోశాధికారి కొత్త భాస్కర్, ఉపాధ్యక్షులు కొత్త అంజనేయులు సంఘం నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు వరంగా మారిన ముఖ్యమంత్రి సహాయ నిధి

కత్తి రవీందర్ రెడ్డి

**నాంపల్లి, మే 20 (జనంసాక్షి)**
మండలంలోని 32 గ్రామపంచాయతీ పరిధిలో గల 83 మంది లబ్ధిదారులకు,27 లక్షల 89వేల 500 రూపాయల చెక్ లు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అవ్వగా ఇట్టి చెక్ లను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న పేదలకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం అందించడం వలన పేదలు అలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురికావొద్దు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధిక మొత్తంలో చెక్ లో మంజూరు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏ రెడ్ల రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు , నాంపల్లి టౌన్ ఉప సర్పంచ్ పానుగంటి నిర్మల వెంకటయ్య గౌడ్ , మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి , మాందాపురం మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి చంద్ర రెడ్డి ,సుంకిశాల సర్పంచ్ కలకొండ దుర్గయ్య ,గౌరారం సర్పంచ్ కృష్ణారెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండల యాదవ్ ,నేరళ్లపల్లి మేకల రమేష్,కేతపల్లి రమేష్ యాదవ్ విరమల్ల సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఏర్పాట్లకు చర్యలు

**దేవరకొండ, మే 20(జనం సాక్షి )**
దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కొరకు అవసరమైన ఏర్పాట్లను చేపడుతున్నట్టు స్థానిక ఆర్డిఓ పి పద్మప్రియ అన్నారు.బుధవారం స్థానిక రాజస్వ మండలాధికారి కార్యాలయంలో సమీక్షా సమావేశము నిర్వహించి ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్, వాటి యొక్క నియమ నిభందనలపై సుదీర్ఘంగా చర్చించారు. రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మొహమ్మద్ యునుస్, వేముల రాజు, వస్కుల సుధాకర్, వనం జగదీశ్వర్,ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిభకు పట్టం కట్టిన యాదగిరిగుట్ట రోడ్డు రవాణా సంస్థ డిపో

# ఉద్యోగుల మెరిట్ విద్యార్థులకు ఘన సత్కారం

**భువనగిరి, మే 20 (జనంసాక్షి)**
విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేందుకు యాదగిరిగుట్ట రోడ్డు రవాణా సంస్థ డిపో ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "ప్రతిభా పురస్కారం" కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రీజనల్ మేనేజర్ కె.జానిరెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లలు విద్యలో రాణిస్తూ డిపోకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం ఆనందదాయకమని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ ఏడాది ఎస్సెస్సీ పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఉద్యోగుల పిల్లలను ప్రత్యేకంగా అభినందించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించిన ఎం. వర్ష, 985 మార్కులు సాధించిన బి. భాను తేజ, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించిన జి. శశాంక్ రెడ్డి, 461 మార్కులు సాధించిన డొంకేన నందినిలను ఘనంగా సత్కరించారు.అలాగే ఎస్సెస్సీ పరీక్షల్లో 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించిన ఆర్. సాహితి, 570 మార్కులు సాధించిన యంపల్ల రితికతో పాటు అత్యధిక మార్కులు సాధించిన పలువురు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మురళీ కృష్ణ, గ్యారేజీ ఇన్‌చార్జ్ హనుమా నాయక్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యాదగిరిగుట్ట డిపో ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు, డిపో ఉద్యోగులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ సర్కార్

## బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి తక్కిళ్లపల్లి రవీందర్

**భద్రాచలం మే 20 (జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, అందుకే మళ్లీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి తక్కిళ్లపల్లి రవీందర్ అన్నారు. భద్రాచలంలో బుధవారం భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డిజిటల్ సభ్యత్వం పూర్తయిన తరువాత బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు వేయడం జరుగుతుందని, ఆ కమిటీలకు అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక ఎన్నికలు, సాధారణ ఎన్నికల్లో విజయం దిశగా అడుగులు వేసేందుకు దోహదపడాలన్నారు. అనంతరం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ వరదల సమయంలో 2022లో కేసీఆర్ ప్రజలను ఎలా ఆదుకున్నారే ఈ ప్రాంత వాసులందరికి తెలుసన్నారు. కరకట్ట విస్తరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.30 కోట్ల నిధులే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలే తప్ప ప్రజలకు ఏమి చేయలేదన్నారు. ప్రజలందరూ కేసీఆర్ రావాలి, రేవంత్ పోవాలి అనే దృఢ సంకల్పంతో ఉన్నారని, దాని కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులందరూ సమన్వయంతో పని చేసి కార్యకర్తలను సమన్వయం చేసుకొని కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేద్దామన్నారు. అనంతరం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకున్న పాపానపోలేదని, అన్ని వర్గాల కంటే రైతులే కేసీఆర్ రావాలని ముఖ్యంగా కోరుకుంటున్నారని దీని కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం అందరం సమిష్టిగా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, గొడపర్తి నర్సింహమూర్తి తో పాటు అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## ప్రమాదానికి గురై దగ్ధమైన పామాయిల్ తోట

**పెన్ పహాడ్ మే 20 (జనంసాక్షి) :**

గుర్తుతెలియని వ్యక్తులు వరి కొయ్య కాలుకు నిప్పు పెట్టడంతో పక్కన ఉన్న పామాయిల్ తోట అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామ రెవిన్యూ శివారులో బుధవారం చోటు చేసుకుంది మండలంలోని లింగాల గ్రామానికి చెందిన రైతు బత్తిని అంజయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తన పొలం సర్వేనెంబర్ 53లో ఎకరాల 4-21 గుంటల్లో పామాయిల్ తోట సాగు చెయ్యగా వరి కొయ్య కాలుకు గుర్తు లేని వ్యక్తులు నిప్పు అంటించడంతో తోటలో 60 చెట్లు కాలిపోవడమే కాకుండా డ్రిప్పు పైపులు గేట్ వాళ్లు మోటార్ సామాగ్రి మొత్తం దగ్ధమై సుమారు రూ.40 వేల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పరిశీలన చేసి తనను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నష్టపరిహారం అందించాలని రైతు అంజయ్య కోరుతున్నారు...



# నల్లగొండ లో బ్యాంక్ ముందు ఒక లక్ష యాభై వేల చోరీ..

## ముగ్గురు వ్యక్తుల గ్యాంగ్‌పై పోలీసుల గాలింపు

**నల్లగొండ ప్రతినిధి,మే 20,(జనంసాక్షి)**



నల్గొండ పట్టణంలోని యూనియన్ బ్యాంక్ వద్ద ఓ పెద్దమనిషి నుంచి రూ.1.50 లక్షలు చోరీ చేసిన ఘటన కలకలం రేపింది. బాధితుడు బ్యాంక్‌లో నుంచి రూ.1,50,000 నగదు డ్రా చేసి తన బైక్ ట్యాంక్ కవర్‌లో పెట్టుకొని వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. ముగ్గురు వ్యక్తులతో కూడిన గ్యాంగ్ ముందుగానే పక్కా ప్లాన్‌తో వచ్చి బాధితుడి బైక్‌కు మరో బైక్‌ను అడ్డంగా పెట్టారు. దీంతో పెద్దమనిషి తన బైక్‌ను బయటకు తీసే ప్రయత్నంలో ఉండగా, అదే సమయంలో గ్యాంగ్‌లోని వ్యక్తులు ట్యాంక్ కవర్‌లో ఉన్న నగదును అపహరించి అక్కడి నుంచి పరారయ్యారు.ఈ ఘటనలో బ్లూ టీషర్ట్ ధరించిన లావుగా ఉన్న వ్యక్తి రెడ్ కలర్ పల్సర్ బైక్‌పై ఉండగా, మరో ఇద్దరు వ్యక్తులు హీరో బైక్‌పై వచ్చినట్లు సమాచారం. చోరీ అనంతరం ఇద్దరు బైక్‌లపై ముగ్గురు కలిసి వేగంగా తప్పించుకుని వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.అనుమానితుల ఫోటోలు సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్లు తెలుస్తోంది. వీరి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు వెంటనే నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు. SI: 8712577228

# పోలీసు శాఖలో ఎస్సై రహీం సేవలు మరువలేనివి

- పోలీస్ వృత్తికి వన్నెతెచ్చిన ఎస్సై రహీం
- ప్రజల పట్ల సామాజిక న్యాయం కోసం ఇటు
- పోలీస్ శాఖలో భద్రత కోసం తన కర్తవ్యంని కొనసాగిస్తూ
- ఉన్నంత అధికారుల చేతుల మీదగా అవార్డులు అందుకున్న ఎస్ఐ రహీం
- పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

**కామేపల్లి,మే 20 (జనంసాక్షి):**

పోలీస్ శాఖలో మచ్చ లేకుండా, ఉన్నతాధికారులతో, ఎలాంటి విభేదాలు లేకుండా,రాజకీయ నాయకులను కూడా సమన్వయం చేసుకుంటూ, సమాజసేవే మాధవ సేవ పరమావధిగా భావించి పోలీస్ శాఖలో తన ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న మంచి వ్యక్తి ఎస్సై రహీం సేవలు ఏనాటికి మరువలేనివని కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ మండల నాయకులు పేర్కొన్నారు.



బుధవారం కామేపల్లి మండలం పరిధిలోని పండితాపురం గ్రామపంచాయతీలో తన స్వగృహం నందు ఏర్పాటుచేసిన జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్.కాంగ్రెస్ మండల జిల్లా నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు,ఏపూరి మహేందర్,టి పి సి సి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం.జిల్లా పార్టీ ఎడ్యుకేటీ నెంబర్ ఆర్ ఎం రవి తదితర నాయకుల ఆధ్వర్యంలో ఎస్సై రహీం - జరీనా బేగం దంపతుల పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సక్రమంగా విధి నిర్వహణను కొనసాగిస్తూ దాదాపు 40 సంవత్సరముల పాటు ఎటువంటి మచ్చలేకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఉదార స్వభావులుగా పేరు తెచ్చుకున్న రహీం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పని చేశారని,1986లో పేరూరు వద్ద గోదావరి వరదలలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడటం, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో గాలింపు చర్యల్లో భాగంగా అడవిలో తిరగటం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం తో పాటు అత్యంత చొరవ చూపడం,2015 నుండి ఇంటిలిజెన్సీ వ్యవస్థలో పనిచేసి ఎన్నికల సంఘం నిర్వహించే భద్రత చర్యలో తనకు ప్రాముఖ్యత ఇచ్చి బాధ్యత నిర్వహించాలని అప్పగించడంతో తనకు ముఖ్యమైన సందర్భాలలో ప్రత్యేక గుర్తింపు పొంది బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. తదనంతరం సన్మాన గ్రహీత రహీం మాట్లాడుతూ మీరంతా నాపై చూపిన వాత్సల్యము ప్రేమ, అనురాగం సన్మాన సత్కారములు జీవితంలో వెలకట్టలేనివని, పోలీసు శాఖలో నేను చేసిన సేవలకు నాకు లభించిన ఈ సన్మానం నా అదృష్టాన్ని ఎన్నటికీ మరువలేని కృతజ్ఞత భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య,కొమినేపల్లి గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు నాయక్,కొమ్మినేని శ్రీనివాసరావు,రాయల లక్ష్మయ్య,ఇల్లందు ఏం ఎం సి డైరెక్టర్ గుగులోతు గబ్రు నాయక్,గట్టి కొప్పుల నారాయణరెడ్డి దామోదర్ రెడ్డి, ఇమ్మడి రామనాథం, కాట్రాల వీరబాబు, హట్కర్ శంకర్,బానోత్ రాందాస్ -సునీత,రాయల ఉపేందర్,భూక్యా కిషన్,పాటిబండ్ల ప్రసాద్, గుగులోత్ రవి,బండి ఉపేందర్, బాధవత్ నాగరాజు,ఎస్ కే రబ్బానీ పాషా,శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య ఉప్పుగండ్ల భద్ర రావు, అయితనబోయిన విఠల్. తదితరులు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చకుంటే పోరాటాలు తప్పవు

## వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ హెచ్చరిక

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులుగా జెల్లెల పెంటయ్య , కొండమడుగు నర్సింహ్మ ఎన్నిక**

**రామన్నపేట, మే 20 (జనంసాక్షి):** రామన్నపేట మండల కేంద్రంలో 18,19 తేదీలలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలో 33 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారని జిల్లా అధ్యక్షులుగా జెల్లెల్ల పెంటయ్య , ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు నర్సింహ్మ జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి, గుంటోజీ శ్రీనివాస్ చారి, రాచకొండ రాములమ్మ , సల్లురి కుమార్ సహాయ కార్యదర్శులుగా బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, కూకుట్ల చొక్కాకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరు వెంకట్రాములు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటన ద్వారా జిల్లా మూడవ మహాసభలకు ఆతిథ్యమిచ్చి జయప్రదం చేసిన రామన్నపేట మండల కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారని ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి పేదలు, దళితులు, గిరిజనులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, కనీస వేతనాలు చట్టము అమలు చేసి వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలి, జిల్లాలో ప్రాజెక్టుల కింద, కాలువల కింద, ట్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో పాటు భూముల మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు కూడా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, విబి-జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, ఉపాధి హామీలో ఈ - కేవైసీ విధానాన్ని రద్దుచేసి పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి నీళ్లు, నీడ




కోసం టెంట్, మెడికల్ కిట్లు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని పేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు, పెన్షన్లు పెంపు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పథకం పేరుతో దళితులకు ఇస్తానన్న దళిత 12 లక్షల రూపాయలు ఇవ్వాలని, విద్యా, వైద్యం పేదలందరికీ ఉచితంగా అందించాలని, దళిత వాడలు, గిరిజన తండాలు, కూలీ పేటల అభివృద్ధి ప్రత్యేక నిధులు కేటాయించాలని తీర్మానాలు చేయడం జరిగిందని, ప్రభుత్వం వీటిని అమలు చేయకుంటే పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు.

# ప్రజల సౌకర్యార్థం స్థలం కేటాయించడం అభినందనీయం



**సూర్యాపేట(జనంసాక్షి):** పట్టణ ప్రజల సౌకర్యార్థం ట్యాంక్ బండ్ రోడ్డు విస్తరణ కోసం విలువైన స్థలాన్ని ఉచితంగా కేటాయించిన డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ అభినందనీయులని మున్సిపల్ ఛైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు.సూర్యాపేట పట్టణంలోని సద్దుల చెరువు సమీపంలో జాతీయ రహదారి 65 సర్వీస్ రోడ్డు పక్కన గల శ్రీసాయి సేవాసమితికి సంబంధించిన స్థలంలో సుమారు 131 గజాల స్థలాన్ని ట్యాంక్ బండ్ రోడ్డు వెడల్పు కోసం మున్సిపాలిటీకి బుధవారం అప్పగించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ రమేష్ గతంలో ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసిన స్థలంలో విలువైన భాగాన్ని ప్రజల అవసరాల దృష్ట్యా రోడ్డు విస్తరణ కోసం ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థలానికి హద్దులు నిర్ణయించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ స్థలం కేటాయింపుతో చెరువు చివర రోడ్డు మరింత వెడల్పు కానుండగా, చెరువు ప్రవేశ ద్వారానికి నూతన హంగులతో ఆర్చ్, గేట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ మాట్లాడుతూ తమ శ్రీ సాయి సేవాసమితి ద్వారా వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం మున్సిపల్ ఛైర్ పర్సన్ కోరిన మేరకు ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసిన స్థలంలో గతంలో, ఇప్పుడు కొంత భాగాన్ని మొత్తం సుమారు 500 గజాల పైగా రోడ్డు విస్తరణ కోసం ఉచితంగా ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్. హన్మంతరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎండీ షఫీఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణు గోపాల్, కౌన్సిలర్లు కొణతం రాజేష్, నాగుల వాసు, నామా అరుణ, అడ్వకెట్ నాతి సవిందర్, సముద్రాల మనోహర్ బాబు, మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ సోమయ్య, టీపిబీఓలు అఖిల్, రెహమాన్, జూనియర్ అసిస్టెంట్లు గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, రంజిత్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు లేని చికిత్స.. లైసెన్స్ లేని వ్యాపారం

## ఉచిత కంటి పరీక్ష పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్న బినామీలు

## ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేసి కమిషన్లు దండుకుంటున్న వైనం..



**మణుగూరు, మే 19 (జనంసాక్షి):** పినపాక నియోజక వర్గం లో పుట్టగొడుగుల్లా ఆప్టికల్ దుకాణాలు పుట్టు కొస్తున్నాయి. అర్హత లేని కంటి వైద్యుల చేత పరీక్షలు చేస్తూ పేద ప్రజలకు ఆర్థికంగా అవిటి వారిని చేస్తున్నారు. పరీక్షలు చేసిన చోటనే కళ్ళజోళ్ళు ఔషధాలు కంటి డ్రాప్స్ అధిక రేట్లకు అమ్ముతున్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం పేరుతో పేదలను వృద్ధులను ఆకర్షిస్తూ అర్హతలేని కంటి వైద్య పరీక్షలు చేయించి మీ కంటి చూపు పూర్తిగా పోయింది. ఆపరేషన్ చేయాల్సిందే నని భయభ్రాంతులకు గురిచేసి వారి వద్ద నుంచి ఐదు నుంచి 20 వేల వరకు నిలువు దోపిడీ చేస్తున్నారు. అదికాక కళ్ళజోడు కు రూ.300 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నారు. దీంతోపాటు ఇక్కడ నుంచి వేరే ప్రాంతానికి వెళ్లి రావటానికి అదనంగా రవాణా చార్జీలు కూడా వసూలు చేయటం విడ్డూరంగా మారింది. అనుమతులు లేని కంటి ఆసుపత్రులు అర్హత లేని కంటి వైద్యుల చేత పరీక్షలు అధిక ధరలతో పేద ప్రజలను మోసం చేస్తున్నారు. అధికారుల తనిఖీలు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పేరు ఒకరిది పెత్తనం వేరొకడిది అన్నట్టుగా బోర్డుపై ఒకరి పేరు వైద్యం చేసేది మరొకరు అర్హత లేని వాళ్ళ చేత ఔషదాల అమ్మకాలు చేస్తూ బినామీ దందా కొనసాగుతోంది. ఇది ఇలానే కొనసాగితే రైతులు పిల్లలు వృద్ధులు భవిష్యత్తులో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు.

**పేదలే లక్ష్యం:**

రోజు కూలీలు వృద్ధులు రైతులు వీరు మోసాలకు బలైపోతున్నారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా కంటి చికిత్స పరీక్షలు లభిస్తుందని తెలియక దగ్గర్లో ఉన్న ఆప్టికల్ షాపులను నమ్ముతున్నారు. ఇదే అదునుగా చేసుకొని అర్హత లేని వారి చేత కంటి పరీక్షలు చేసి ఆపరేషన్ చేయకపోతే కంటిచూపు పోతుందని భయపెట్టి ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసి కమిషన్ దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తప్పని పరిస్థితుల్లో వారు చెప్పిన మాటలు నమ్మి మోసపోతున్నారు.వైద్యుల అర్హతలు ఔషధాల లైసెన్సు పరికరాల నాణ్యత తనిఖీ చేయాల్సిన అధికార యంత్రాంగం తనిఖీలు చేయకపోవడం వల్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎన్టీఆర్ కు ఎల్లప్పుడూ ఉంటాయి

## ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా టీం తారక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**భద్రాచలం మే 20 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు సినీ నటుడు (ఎన్టీఆర్) తారక రాముడికి ఎల్లప్పుడూ ఉంటాయని టీం తారక్ భద్రాచలం అధ్యక్ష, కార్యదర్శులు గరిమెళ్ళ సాయి కిరణ్, బాచినేని మణిదీప్ లు అన్నారు. భద్రాచలం పట్టణంలో చర్ల రోడ్డు, కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదిన వేడుకలు టీం తారక్ భద్రాచలం అధ్యక్ష, కార్యదర్శులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ చేసి అనంతరం నిరుపేద 20 కుటుంబాలకు 20 వేలు విలువచేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా కార్యదర్శి ఎస్.కె అజీమ్, టీం తారక్ గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్ పాల్గొని మాట్లాడుతూ... భద్రాద్రి రాముడు ఆశీస్సులు ఆ తారక రాముడికి ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఎటువంటి వృధా ఖర్చులు చేయకుండా ఎన్టీఆర్ అడుగుజాడల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. మా అభిమాన నాయకుడు ఎన్టీఆర్ తప్పకుండా సీఎం అవుతాడని ఆశ భావం వ్యక్తం చేశారు. మంగళవారం రిలీజ్ అయిన డ్రాగన్ టీజర్ ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకుందనీ, సినిమా కోసం అభిమానులందరం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని, రానున్న రోజుల్లో ఎన్టీఆర్ అభిమానులుగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అనుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాచినేని అనిల్, రజాక్, అడ్వకేట్ మోహన్ కృష్ణ, తీగల అరవింద్, హీరో షోరూం దుర్గ, ముక్కరభోయిన సత్య సాయి శ్రీనివాస్, రెడ్డిపాలెం కిరణ్, సిహెచ్ రాంబాబు టీం తారక్ అభిమానులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపు, నాటే ప్రాంతాలపై సమీక్ష సమావేశం

## హార్టికల్చర్ ఆఫీసర్ బెల్లం రాధిక



**ఖమ్మం కార్పొరేషన్, మే 26 (జనం సాక్షి) :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని హార్టికల్చర్ ఆఫీసర్ బెల్లం రాధికా ఆధ్వర్యంలో గార్డెన్ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరాన్ని మరింత పచ్చదనంతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నర్సరీల్లో ప్రస్తుతం పెంచుతున్న మొక్కల రకాలు, వాటి సంరక్షణ విధానాలు, వర్షాకాలంలో ఏ ప్రాంతాల్లో ఏ మొక్కలు నాటాలి అనే అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. నగరంలోని డివైడర్లు, పార్కులు, ప్రధాన రహదారులు, కాలనీలు, ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడ మొక్కలు తక్కువగా ఉన్నాయో గుర్తించి, ఆయా ప్రాంతాలకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికతో మొక్కలు నాటాలని అధికారు లకు సూచించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందుగానే అవసరమైన మొక్కలను సిద్ధం చేసి, వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అలాగే నగర సౌందర్యాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే విధంగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో నగరాన్ని మరింత పచ్చదనంతో, ఆహ్లాదకర వాతావరణంతో తీర్చిదిద్దేందుకు హార్టికల్చర్ శాఖ కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.




## ఈ ఫార్మసీలకు వ్యతిరేకంగా రామన్నపేటలో మెడికల్ షాపుల బంద్ విజయవంతం

**రామన్నపేట, మే 20 (జనంసాక్షి):** దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల ఒకరోజు బంద్ కు రామన్నపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు తమ మెడికల్ దుకాణాలను మూసివేసి అల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు మద్దతుగా నిలిచారు. ఆన్లైన్ ఫార్మసీలను రద్దుచేయాలని, కార్పొరేట్ సంస్థలకు అధికమొత్తంలో భారీ డిస్కౌంట్ నిలియవేయాలని, నాణ్యమైన మందులనే విక్రాయించాలని ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతున్న దేశవ్యాప్త 14 లక్షల కెమిస్టుల సమస్యలపై పరిష్కారం డిమాండ్ చేస్తూ బుధవారం దేశంమొత్తం బందుకు పిలుపిచ్చిన విషయం విదితమే. రామన్నపేట మండల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు కేంద్రం చర్యలకు నిరసనగా ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాపోలు రమేశ్ మండల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ సభ్యులు మాలిక్, నరసింహ, కరుణాకర్, రాజశేఖర్, రామేశ్వరం, రాంప్రసాద్, నగేష్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ఫార్మసీ డిస్కౌంట్లు రద్దు చేయాలి

**భారీ డిస్కౌంట్లతో చిన్న వ్యాపారులు నష్టపోతున్నారు**

**నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలి**

**మెడికల్ షాపుల బంద్‌కు పోచంపల్లి కెమిస్టుల సంఘం మద్దతు**

**జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్**



**భూదాన్ పోచంపల్లి, మే 20 (జనంసాక్షి):** ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలపై భారీ డిస్కౌంట్లను రద్దు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ షాపుల బంద్‌కు భూదాన్ పోచంపల్లి మండల డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేష్ మాట్లాడుతూ, ఆన్‌లైన్ ఫార్మసీ విధానంతో బహుళజాతి కంపెనీలు భారీ డిస్కౌంట్లతో మందులు విక్రయించడం వల్ల చిన్న మెడికల్ షాపులు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. అలాగే నకిలీ మందుల విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బంద్‌కు సహకరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండల డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అమృతం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏలే హరి శంకర్, గుండు నవీన్, డాక్టర్ బాల్ రాజు, డాక్టర్ సీత సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వారాల యాదిరెడ్డి, మండల నాయకులు చిలువేరు ఆంజనేయులు, శంకర్, సోమవరపు లక్ష్మీనారాయణ,డాక్టర్ వెంకటేష్, బండి రవి, బైరు వీరచక్ర సామ్రాట్, రుద్ర ప్రభాకర్, గంగులు, తిరుమలేష్, పి. నవీన్, సంతోష్ కుమార్, ఉపేందర్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



**ఎలక్షన్ల ప్రచారాన్ని తలపిస్తున్న ఉపాధి హామీ పథకం పనులు..!**
నల్లగొండ జిల్లా పి.ఏ.పల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు ఎలక్షన్ల ప్రచారాన్ని తలపిస్తున్నాయి. అసలే వేసవి కాలం కావడంతో గ్రామంలో ఎలాంటి పనులు లేకపోవడంతో ఊరు ఊరంతా ఉపాధి హామీ పథకం ద్వారా కూలీ పొందుతున్నారు.పని నిమిత్తం హాజరు కొరకు కూలీలు ఉదయం ఎక్కడ ఫోటో తీసుకుంటే నాలుగు గంటల తర్వాత మళ్లీ అదే ప్రదేశంలో దిగాలని నిబంధనలు ఉండడంతో కూలీలు అందరూ ఒకే చోట గుమిగూడారు.జనం సాక్షి పత్రిక కంట కనపపడడంతో ఫోటో క్లిక్ మనిపించింది.

**జనంసాక్షి, పి.ఏ.పల్లి**



## ఘనంగా కేవిటి స్పోర్ట్స్ క్లబ్ 37వ వార్షికోత్సవం

- 50 మంది పేదలకు బియ్యం పంపిణీ
- సేవా, క్రీడా రంగాల్లో విశేష సేవలు
- అధ్యక్షులు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం

**భూదాన్ పోచంపల్లి, మే 20 (జనంసాక్షి):** కేవిటి స్పోర్ట్స్ క్లబ్ 37వ వార్షికోత్సవం, వెంకటన్న 59వ జయంతి ఉత్సవాలను బుధవారం పట్టణ కేంద్రంలోని కేవీటి కోవెలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవిటి అధ్యక్షులు కేవీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కేవిటి స్పోర్ట్స్ క్లబ్ గత 37 సంవత్సరాలుగా సేవా, క్రీడా, సామాజిక, విద్యా, వైద్య, సంక్షేమ రంగాల్లో విశేష సేవలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు అందుకుందని తెలిపారు. కేవీటి వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి భాస్కర్ స్మారకార్థం 50 మంది పేదలకు బియ్యం పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు, కేవిటి శ్రేయోభిలాషుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలే ఉమాశంకర్, సీత శ్రీనివాస్, ప్రకాష్, తడ్క విష్ణు, భాస్కర్, కర్నాటి ప్రభాకర్, గడ్డం దేవకీనందన్, గంజి అంజి, కడవేరు రాజు, వల్లందాస్ మహేష్, రాజారమేష్, కర్నాటి నరసింహ, భోగ ధనుంజయ, బొడిగె శ్రీనివాస్, చంద్రయ్య, సంజీవ, కొంగరి కరుణాకర్, కొంక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లంబర్స్ సేవలను గుర్తించి నూతన రేట్లకు సహకరించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** ప్లంబర్స్ అందించే సేవలకు నేటి నుండి నూతన పెరిగిన రేట్లు అమల్లోకి వస్తాయని, అందరూ సహకరించాలని సూర్యాపేట డివిజన్ ప్లంబర్స్ యూనియన్ అధ్యక్షులు రాచకొండ నాగరాజు తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలో సూర్యాపేట డివిజన్ ప్లంబర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల కారణంగా ప్లంబర్స్ అందించే వివిధ సేవల రేట్లను పెంచినట్లు తెలిపారు.బిల్డింగ్ యజమానులు, బిల్డర్స్, కాంట్రాక్టర్లు తమకు సహకరించాలని కోరారు.గత కొన్నేళ్లుగా తాము అందించే ప్లంబర్ సేవలకు ధరలు పెంచలేదని తెలిపారు.పెరిగిన ధరల మూలంగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.సామాన్య




ప్రజలపై ఎలాంటి భారం మోపకుండా వారికి సేవలను అందిస్తామని తెలిపారు.నేటి నుండి అమలు చేయనున్న పెరిగిన రేట్లకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘగౌరవ అధ్యక్షులు కోట పరశురాములు, గౌరవ సలహాదారులు గంగాధరి మల్లయ్య, ఉపాధ్యక్షులు గొట్టిపర్తి వెంకన్న, ప్రధాన కార్యదర్శి శేషగాని రవీందర్, కోశాధికారి లింగంపల్లి సైదులు, సహాయ కార్యదర్శి మెంతేబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ

**కల్లూరు మే 20(జనం సాక్షి)** సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా కల్లూరు లోని శ్రీ భవాని కంటి హాస్పిటల్ నందు డాక్టర్ రేగళ్ల నరేష్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి హాజరై బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసేమియా వ్యాధికి గురై సకాలంలో రక్తం అందక ఇబ్బంది పడుతున్న రోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బ్లడ్ డొనేట్ చేసిన ఎన్టీఆర్ అభిమానులకు ధన్యవాదాలు తెలియజేసి సర్టిఫికెట్ అందించడం జరిగింది.అనంతరం హాస్పిటల్ యాజమాన్యం జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు తదితరులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం మే 29 (జనంసాక్షి)** మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని శేరిగూడెం గ్రామంలో కోడూరు శ్రీరాములు కు 32వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కంకణాల గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరు కావడానికి సహకరించిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఈద శంకరయ్య, మాజీ సర్పంచ్ శైలజ సత్యనారాయణ, సిరిపంగి బాలకృష్ణ, సరిపెల్లి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పొంచి వున్న ప్రమాదం

## జాతీయ రహదారిని ఆక్రమించిన ఇనుము సామగ్రి

**ఖమ్మం రూరల్,మే 20 (జనంసాక్షి):** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లి మారెమ్మ గుడి సమీపంలో కురవి?కోదాడ జాతీయ 365 (ం) రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన ఓ పాత ఇనుము దుకాణం ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. దుకాణ యజమాని పాత ఇనుము సామగ్రిని జాతీయ రహదారిపైనే అక్రమంగా నిల్వ చేయడంతో



వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మారెమ్మ గుడికి వచ్చే భక్తులకు పార్కింగ్ సమస్య కూడా తీవ్రంగా వుంది.గుడి సమీపంలో ఫంక్షన్ హాల్స్ ఉండడంతో పలు శుభకార్యాలు జరుగుతుంటాయి.అత్యంత రద్దీగా ఉండే ఈ జాతీయ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రోడ్డును ఆక్రమిస్తూ ఇనుము వస్తువులు, పాత యంత్ర భాగాలు, ఇనుప కడ్డీలు రహదారిపై ఉంచడంతో వాహనాలు వెళ్లేందుకు స్థలం తగ్గిపోయి, ముఖ్యంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ప్రమాద భయంతో ప్రయాణం చేస్తున్నారు.రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది,సరైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, లైటింగ్ సౌకర్యం సరిగా లేకపోవడంతో వాహనదారులు ఆకస్మికంగా ఇనుము సామగ్రిని గమనించలేక ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి.ఇటీవల కాలంలో ఇప్పటికే పలుమార్లు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానిక ప్రజలు చెబుతున్నారు.రోడ్డుపై అక్రమ ఆక్రమణలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందించే బదులు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ పాత ఇనుము దుకాణంపై మున్సిపల్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో

# వీధి దీపాలు ఏర్పాటు..

**మణుగూరు, మే 19 (జనంసాక్షి):** సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో వీధి లైట్ లను సర్పంచ్ మాధవరావు ఉప సర్పంచ్ సురేష్ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం మరమ్మత్తులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీది దీపాల ఏర్పాటు నిర్వహణ మరమ్మతులపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు.





కొన్ని చోట్ల లైట్స్ పోవడం వల్ల రాత్రి వేళ రహదారి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. .రాత్రి వేళ వెలుతురు లేక రోడ్డు మీద చెత్త చెదారం వేస్తున్నారు. ప్రజల భద్రత సౌకర్యం దృష్ట్యా రాత్రి వేళల్లో సరైన వెలుతురు అందించేందుకు ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కాలనీలోని ప్రధాన రహదారులు అంతర్గత రహదారుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఎక్కడైనా లైట్స్ పనిచేయకపోతే వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవరావు ఉప సర్పంచ్ సురేష్ కార్యదర్శి శ్రీకాంత్ ఎలక్ట్రీషియన్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీలో 11 కెవి విద్యుత్ లైన్లు మార్చాలి

**చండూరు, మే 20(జనంసాక్షి)** నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీవాసులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ ఇండ్ల పైనుండి వెళ్తున్న 11 కెవి హై టెన్షన్ విద్యుత్ తీగలు ఇండ్లపై కప్పులకు, బాల్కనీలకు అత్యంత సమీపంలో వేలాడుతున్నాయి. ఏ క్షణంలో ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్లపై వెళ్తున్న 11 కె.వి విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి, వేరే మార్గం ద్వారా విద్యుత్ సరఫరా చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.



# రైతుకు అండగా బిఆర్ఎస్

- ○వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళనలకు సిద్ధం
- ○రైతుల కోసం రోడ్డెక్కనున్న బిఆర్ఎస్ శ్రేణులు
- ○రమావత్ రవీంద్ర కుమార్ దేవరకొండ మాజీ శాసనసభ్యులు

**దేవరకొండ, మే 20(జనంసాక్షి)** దేవరకొండ నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఈ నెల 22 వ తేదీన బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళనలు నిర్వహించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన పడుతున్నారనిఅన్నారు. అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారని వాపోయారు.గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదని,కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదని ఆయన గుర్తు చేశారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, రైతు నష్టపోతే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని తెలిపారు.



# వివోఏల నిరువధిక సమ్మె



**వలిగొండ, మే 20 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర వివోఏల జేఏసీ పిలుపుమేరకు తమ సమస్యల పరిష్కారం కోసం వలిగొండ మండల కేంద్రంలో బుధవారం వివోఏలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వివోఏలు మాట్లాడుతూ తమకు కనీస వేతనం 20,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పనిభారం తగ్గించాలని, టాబ్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో విఓఏల మండల అధ్యక్షురాలు చేగురి బాలమణి, కార్యదర్శి మద్దెల ఇందిర, బత్తిని వనజ, జంగం సైదమ్మ, అనపర్తి బిక్షపతి, బంధారపు ధనుంజయ, కల్మారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

**దేవరకొండ, మే 20(జనంసాక్షి)** ఆన్లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ అఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైందని దేవరకొండ కేమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుంటోజు చంద్రశేఖర్ అన్నారు.బుధవారం దేవరకొండ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఈ బందను నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల యజమానులు, స్వచ్ఛందంగా షాపులను మూసివేసి నిరసన తెలిపారు.అయితే, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రజలు కూడా తమ నిరసనకు సహకరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. అత్యవసరం పరిస్థితులలో మెడిసిన్ ( మందులు) అమ్మేందుకు గార్లపాటి జగతయ్య మెడికల్ హాల్ అందుబాటులో ఉంచినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గార్లపాటి జగతమ్య, కార్యదర్శి బాల గణేష్, కోషదికారి పొట్ట బత్తుల శేఖర్, రియాజ్, శ్రవణ్, నాగరాజు, మారం మల్లయ్య , కృష్ణ,అపోలో మెడిప్లస్, ప్రశాంత్, బాబా, తదితరులు పాల్గొన్నారు.



# మగ్గం వర్క్ తో మహిళలా భవిష్యత్తు మారబోతుందా!

- ○స్వయం శక్తితో కుటుంబాన్ని పోషించవచ్చు
- ○మగ్గం వర్క్ నేర్చుకుంటే చేతినిండా పని అంటున్న మహిళలు
- ○మాకు సహకరించిన సంస్థలకు ఎల్లవేళలా రుణపడి ఉంటాం

**దేవరకొండ, మే 20(జనంసాక్షి)** దేవరకొండ పట్టణంలోని వెలుగు కార్యాలయంలో మగ్గం వర్క్ ఉచితంగా నేర్పేందుకు పలు సంస్థలు ముందుకు రావడంతో నియోజకవర్గం పరిధిలో ఉన్న పలు గ్రామాల నుండి మహిళలు అత్యధికంగా నేర్చుకోవడానికి ముందుకు రావడం జరిగింది.పూర్తి వివరాల్లోకి వెళితే:-మారుతున్న కాలంతో పాటు మనం మారాలనే వారికి ఇదొక సువర్ణ అవకాశమనే చెప్పాలి.ముఖ్యంగా గృహిణి మహిళలకు,ఒంటరి మహిళలకు మగ్గం వర్క్ అనేది వారి బంగారు భవిష్యత్తుకు మంచి మార్గం ఎంచుకోవడం అనే చెప్పాలి.మహిళలు ఎలాంటి శుభకార్యాలు అయినా వారు అందంగా తయారు కావడానికి అలంకరించికోవడానికి వారు వేసుకునే దుస్తులు ముఖ్యంగా మగ్గం వర్క్ వైపు మొగ్గు చూపుతూ.పలు డిజైన్లు వారి బ్లౌజ్,జాకెట్లపై వేయించుకోవడం జరుగుతుంది.ఇలాంటి పనులు నేర్చుకున్న మహిళలకు రెండు చేతుల సంపాదించే అవకాశం దండుగా ఉందని చెప్పవచ్చు.దేవరకొండ మండలంలో మగ్గం వర్క్ మహిళలకు నేర్పించేందుకు బిరెడ్,బ్రేడ్ ఆద్వర్యంలో మహిళలకు జర్దోసి మగ్గం వర్క్ ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఉపాధి:స్వయం శక్తితో ఎదగడం కోసం గత 45 రోజులుగా మగ్గం వర్క్ పూర్తిగా నేర్చుకుని వారి సొంత కాళ్ళ మీద నిలబడే విధంగా తీర్చిదిద్దిన ఈ సంస్థలకు నేర్చుకున్న మేము అందరం వారికి రుణపడి ఉన్నామని వివరించారు.మారుతున్న కాలంతో పాటు మన ఆలోచనలు కూడా మారాలని, నూతన రంగంలోకి అడుగు పెడుతున్న మమ్ములందరినీ మా చుట్టూ ఉన్నవారు ఆశీర్వదించి మా పనిని గుర్తించాలని నేర్చుకుంటున్న మహిళలు పలువురు కోరారు.గ్రామీణ బ్యాంకర్ల ఔత్సహికుల అబివృద్ధి సంస్థ బిరెడ్ ఆద్వర్యంలో,బ్రేడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బి.సత్తయ్య పర్యవేక్షణలో జర్దోసి ఆధ్వర్యంలో మగ్గం వర్క్ ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.కావున ఆసక్తి కల్గిన వారు ఆధార్ కార్డు జీరాక్స్,3పాస్ ఫోటోలు అందజేసి ప్రవేశం పొందగలరు.అందించే వసతులు:శిక్షణ కాలంలో ఉచిత మధ్యహన బోజనం భోజనం సదుపాయం కలదు,శిక్షణ ముగిసిన అనంతరం ప్రభుత్వ శిక్షణా పత్రం అందించబడును.బ్యాంకర్ల గ్రామీణ ఒస్తాయకుల అభివృద్ధి సంస్థ బైరెడ్ వారి సహకారంతో బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత జర్దోసి మగ్గం వరకు బ్యాంకర్ల గ్రామీణ,అవస్థాహయకుల డైరెక్టర్ నాగరాజు,బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు విజయరాజు,మగ్గం వర్క్ నేర్పిస్తున్నటువంటి ట్రైనర్ కుమారి బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ట్రేడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సత్తయ్య,జర్దోసి మగ్గం వర్క్ నేర్చుకుంటున్నటువంటి మహిళలకు మధ్యాహ్న భోజనం ఫ్రీగానే ఉచిత అందించారు. చివరి రోజు కావడంతో నేర్చుకున్న ప్రతి మహిళకు వారి సంస్థ నుండి గుర్తింపు సంబంధించిన పత్రాలు అందజేశారు.





## ఓటర్ సవరణ ప్రక్రియ కు బిఎల్ ఓ లకు సహకరించాలి:ఐటీడీఏ పీవో రాహుల్



**మణుగూరు, మే 19 (జనంసాక్షి):** క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇళ్ల గుర్తింపు కొత్త ఓటర్ల నమోదు అభ్యంతరాల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు బిఎల్ఓ లు పూర్తి సహకారం అందించాలని భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ పేర్కొన్నారు బుధవారం మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్వోలు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరగటానికి ప్రతి రాజకీయ పార్టీ తమ భూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ ఏ) లను నియమించుకోవాలని సూచించారు. ఓటర్ల వివరాలను సేకరించి వాటిని మ్యాపింగ్ ప్రక్రియలో నమోదు చేయాలి. కొత్త ఓటర్ నమోదు మరణించిన వారిని తొలగించడం చిరునామా మార్చుకున్న వారిని గుర్తించి సవరించాలన్నారు ఇంకా ఏమైనా పొర పాట్లు మార్పులు చేర్పుల విషయంలో భూత్ లెవెల్ అధికారులు ( బి ఎల్ ఓ) లు దష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించాలని తెలిపారు.పినపాక నియోజకవర్గంలో 240 పోలింగ్ స్టేషన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బందితో ఓటర్ సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్ , ఎలక్షన్ డిటి అనూష, పార్టీ నాయకులు, బి ఎల్ ఓ,బి ఎల్ ఏ లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్

**ఖమ్మం కార్పొరేషన్, మే 20 (జనంసాక్షి)** ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం ఖిల్లా నుండి జాఫర్ బావి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించామని తెలిపారు.ఖమ్మం ఖిల్లా మెట్లు వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ ఖిల్లా పైభాగం వరకు కొనసాగి అనంతరం జాఫర్ బావి వరకు నిర్వహించా మనీ, విజయవంతంగా హెరిటేజ్ వాక్ పూర్తయిందనీ,కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహకారం అందించారని తెలిపారు. ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతతో పాటు జిల్లాలోని పర్యాటక అభివృద్ధి అవకాశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించామని తెలిపారు.పర్యాటక రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ నాయక్, టూరిజం శాఖ సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, హెరిటేజ్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, మజ్జిగ పంపిణీ

**నాగార్జునసాగర్ మే 20 (జనంసాక్షి)** నాగార్జునసాగర్ నందికొండ పట్టణం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కమలా నెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ నాగార్జునసాగర్ విభాగం అసిస్టెంట్ కమాండెంట్ బి రాజు మాట్లాడుతూ ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావు సూచనల మేరకు నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మజ్జిగను పంపిణీ చేశామన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా సాగర్ ఎస్ పి ఎఫ్ విభాగం రక్తదాన శిబిరాలు, స్వచ్ఛభారత్,10కె రన్ లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకతను చాటుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్టెంట్ హరికృష్ణ,జెన్కో ఎస్ పి ఎఫ్ ఆర్ ఐ ప్రతాప్ నాయుడు, నాగా ర్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఆర్ ఐ శ్రీనివాసరావు, జెన్కో, మరియు సాగర్ డ్యాం ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంపిజె సభ్యులకు ఘన సన్మానం..

**ఖమ్మం కార్పొరేషన్ మే 20( జనంసాక్షి )** ప్రభుత్వ ఉద్యోగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ ఎంపిజె సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ఇరువురు సభ్యులకు స్థానిక ఎంపిజె కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిజె జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన సయ్యద్ నాసర్ అహ్మద్ ఇటీవల ఎంపీడీఓ కార్యాలయ సూపరిండెంట్ పదవి నుండి, ఎంపిజె జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగిన ఎండి రజబ్ అలీ రిక్కా బజార్ పాఠశాల ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలతో పాటు సామాజిక బాధ్యతను సమర్థంగా నిర్వర్తించిన నాసర్ అహ్మద్, రజబ్ అలీ లు సంస్థకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలోనూ, సంఘ సేవలోనూ వారు చూపిన నిబద్ధత యువతకు మార్గదర్శకమని కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన సయ్యద్ నాసర్ అహ్మద్, ఎండి రజబ్ అలీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ఇకపై పూర్తి సమయాన్ని ఎంపిజె సంస్థ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం కేటాయిస్తూ సేవలు అందిస్తామని తెలిపారు. సంస్థ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిజె ఉపాధ్యక్షులు ఎండి జహీర్, కోశాధికారి ఎండి హకీమ్, కార్యదర్శులు బి. సతీష్, సయ్యద్ రఫీక్, సభ్యులు షేక్ హుసేన్ మియా, ఎండి మహిముద్, ఎండి అహ్మద్, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్‌కు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు




**మధిర, మే 20 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన షూటింగ్ బాల్ పోటీలలో ఖమ్మం జిల్లా జట్టు తరఫున పాల్గొన్న శ్రీనిధి స్కూల్ విద్యార్థులు వేమిరెడ్డి కార్తీక్ రెడ్డి లక్ష్మారెడ్డి, టి.అభిషేక్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈ నెల 29, 30, 31 తేదీలలో గుంటూరులో జరిగే జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్, బి. అంజన్ బాబు, డైరెక్టర్ సి.హెచ్. చందు, వైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు , ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. జాతీయస్థాయిలో కూడా వారు ప్రతిభ చాటి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## దివ్యాంగులు ఆర్థిక బలోపేతమైనప్పుడే నిజమైన అభివృద్ధి




**వైరా మే 20 జనంసాక్షి** వైరా మండల పరిధి లోని పాలడుగు హై స్కూల్ లో దివ్యాంగులకు SRDS ఎనేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వ్యాపార నైపుణ్య శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ప్రధానోత్సవం బుధవారం జరిగింది ఈ కార్యక్రమానికి రాఖీఆ డైరెక్టర్ గద్దం రాంబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వైరా మండలంలో దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు . అనంతరం SBI RSET డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అర్హతలను బట్టి అవకాశం ఉన్నవారికి రుణాలు కూడా లభిస్తాయని తెలిపారు.పాలడుగు గ్రామ సర్పంచ్ నరసింహారావు మాట్లాడుతూ గ్రామంలో ని దివ్యాంగులందరూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని అందుకు మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు . పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఇంచార్జ్ పెనుగొండ ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వ్యాపార అభివృద్ధి కోసం మా సంస్థ నుండి సహకారం ఇస్తున్నామనీ రాబోయే రోజుల్లో వైరా మండలంలోని దివ్యాంగులకు మా సంస్థ నుండి వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడానికి సహకారాన్ని అందిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో బఎతి ఆర్ సి టి ఫ్యాకల్టీ షేక్ హైద్బాపాషా SRDS ప్రతినిధి ప్రతాప్ , ఎనేబుల్ కమిటీ ప్రతినిధులు దివ్యాంగులు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో పోలీసుల సమావేశం



**ఖమ్మం కార్పొరేషన్, మే 20 జనంసాక్షి** రానున్న బక్రీద్ పండుగను శాంతి యుతంగా, మత సామరస్యంతో జరుపు కోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, మసీదు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏసీపీ మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా చూడాలని పోలీసులు ముస్లిం పెద్దలను కోరారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు లోబడి, సరైన ధృవీకరణ పత్రాలతో మాత్రమే జంతువులను తరలించాలని సూచించారు. గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే బలి ఇవ్వా లని సూచించారు. అదేవిదంగా జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగించాలని, శుభ్రత పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్,మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై లు పాల్గొన్నారు.

# ఇందుగుల సిసి రోడ్డుపై మృత్యుపాశాలు





- ❑వాటాల మత్తులో ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖల అధికారులు
- ❑రోడ్డు మధ్యలోనే నిలువెత్తు విద్యుత్ స్తంభాలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వాహనదారుల ప్రయాణం
- ❑పత్రికల్లో కథనాలు వచ్చినా కదలని కాంట్రాక్టర్, యంత్రాంగం
- ❑పెద్ద ప్రమాదం జరిగితేనే నిద్ర లేస్తారా? మాడుగులపల్లి గ్రామస్తుల ఆగ్రహం

**మాడుగులపల్లి, మే 20 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఇందుగుల గ్రామంలో సాగుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ల అడ్డగోలుతనం, అధికారుల కమీషన్ల కక్కుర్తి స్పష్టంగా కనిపిస్తోంది ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖల అధికారుల తీరు దున్నపోతుపై వర్షం కురిసినట్లు తయారైంది మాడుగులపల్లి నుంచి మామిడాల అడ్డరోడ్డు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇందుగుల గ్రామ పరిధిలో సిసి రోడ్డు నిర్మించారు అయితే, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను కనీసం తొలగించకుండానే, వాటి చుట్టూ సిసి రోడ్డు వేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నారు ఈ దారుణమైన ఇంజనీరింగ్ లోపంపై పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా, సోషల్ మీడియాలో ట్రోల్స్ నడిచినా ఇటు ఆర్ అండ్ బీ అధికారులలో గానీ, అటు విద్యుత్ శాఖ అధికారులలో గానీ కనీస చలనం లేకపోవడం గమనార్హం..

**ఎవరి వాటా వారికి అందితే చాలునా?**

నిబంధనల ప్రకారం రోడ్డు విస్తరణ చేపట్టే ముందే విద్యుత్ స్తంభాలను రోడ్డు పక్కకు మార్చాల్సి ఉంటుంది ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కూడా కేటాయిస్తారు. కానీ, ఇక్కడ కనీస నిబంధనలను గాలికొదిలేశారు ఎవరి వాటా వారికి అందితే చాలు, ప్రజల ప్రాణాలు పోయినా మాకేంటి? అనే ధోరణిలో కాంట్రాక్టర్, అధికారులు కుమ్మక్కయ్యారని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు పనులు త్వరగా ముగించి బిల్లులు పాస్ చేయించుకునే ఆరాటంలో ఉన్న కాంట్రాక్టర్‌కు అధికారులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని, కమీషన్ల కోసమే ఈ అడ్డగోలు నిర్మాణాన్ని చూసీచూడనట్లు వదిలేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

**వాహనదారుల నరకయాతన**

రోడ్డు మధ్యలోనే నిలువెత్తు కరెంటు స్తంభాలు ఉండటంతో వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించబోయి రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను ఢీకొట్టే పరిస్థితి నెలకొంది ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ స్తంభాలు సరిగ్గా కనిపించక ద్విచక్ర వాహనదారులు, ఆటోలు ప్రమాదాల బారిన పడుతున్నారు పెద్ద ప్రమాదం జరిగి ఎవరిదైనా ప్రాణం పోయాక గానీ అధికారుల నిద్ర లేవదా? అని రహదారిపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**ప్రాణం పోయాక స్పందిస్తారా? గ్రామస్తుల ఆగ్రహం**

పత్రికల్లో వార్తలు వచ్చినా కరెంటు అధికారులకు, ఆర్ అండ్ బీ అధికారులకు కనీసం కనిపించడం లేదా అని ఇందుగుల గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు రోడ్డు మధ్యలో స్తంభాలు పెట్టి వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నామని వాపోతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ఈ అవినీతి రోడ్డు పనులపై విచారణ జరపాలని, వెంటనే ఆ విద్యుత్ స్తంభాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు అధికారులు తమ ఏసీ గదుల నుంచి బయటకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని, లేనిపక్షంలో గ్రామస్తులమంతా కలిసి రహదారిపై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

## రైతులను అరగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**చండూరు, మే 20 (జనంసాక్షి)**

రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంట అమ్ముకునేందుకు నల్గొండ జిల్లాలో రైతులకు కష్టాలు తప్పట్లేదు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యంతో పడిగాపులు కాస్తున్నా కొనుగోళ్లు సాగక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పండించిన పంట అకాల వర్షాలకు తడిస్తే తమ పరిస్థితి ఏంటని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని,వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం రైతులను అరగోసలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడుతూ...కొనుగోళ్లు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామని గొప్పలు చెప్తుంది కానీ ఎక్కడ చూసిన ధాన్యం ఐకెపి సెంటర్లోనే కనిపిస్తుందని రాష్ట్ర మంత్రులు ప్రతి గింజా కొనుగోలు చేస్తామని మంత్రులు పత్రికా ముఖంగా చెప్పడం వరకు మాత్రమే జరుగుతున్నదని క్షేత్రస్థాయిలో అది విఫలమవుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ఏ విధంగా పట్టించుకుంటున్నదో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని చూస్తే అర్థం అవుతుందన్నారు.పండించిన పంట కొనుగోలు చేసే నాధుడు లేక ధాన్యం కుప్పల మీదనే రైతన్న ప్రాణాలు విడుస్తున్న ఈ సర్కారుకు పట్టింపు లేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారులను నిద్ర మత్తు మేల్కొల్పి కొనుగోలు కేంద్రాల్లో సరిపడ లారీలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం

**ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్**

**తాళ్ల సింగారంలో బోరుబావి తవ్వకానికి శంకుస్థాపన..**

**18వ వార్డులో బోరుబావి ప్రారంభం**



**చౌటుప్పల్, మే 20(జనం సాక్షి)**

ప్రజల ప్రాథమిక అవసరాలైన స్వచ్ఛమైన త్రాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి అందించడమే తమ ఫౌండేషన్ లక్ష్యమని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు తాళ్ల సింగారం గ్రామంలో నూతన బోరుబావి తవ్వకానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఫౌండేషన్ సౌజన్యంతో 18వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరుబావిని ప్రజల నీటి అవసరాల కోసం స్థానిక వార్డు కౌన్సిలర్ బుద్ధ సురేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ నీటి సమస్య ఉన్నా మా ఫౌండేషన్ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏ ఒక్క ఇల్లు కూడా నీటి కోసం ఇబ్బంది పడకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## గుర్రంపోడు కేజీబీవీలో అడ్మిషన్ల జాతర

## 6, 7, 11 తరగతుల్లో ప్రవేశాలు ప్రారంభం!

❍ఉచిత విద్యతో పాటు ఉజ్వల భవిష్యత్తు: గుర్రంపోడు కేజీబీవీ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు షురూ! ❍బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు: గుర్రంపోడు కేజీబీవీలో సీట్ల వివరాలు వెల్లడించిన ఎస్‌ఓ విజయశ్రీ.. ❍కంప్యూటర్ సైన్స్, కరాటే శిక్షణతో కూడిన ఉచిత విద్య: గుర్రంపోడు కేజీబీవీ కళాశాలలో ప్రవేశాల ప్రకటన.. ❍గుర్రంపోడు కేజీబీవీ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం: ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ..

**గుర్రంపోడు మే 20(జనంసాక్షి):** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి 6,7,11 తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రత్యేక అధికారిణి డి.విజయశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ మాట్లాడుతూ.. గుర్రంపోడు కేజీబీవీ కళాశాలలో 6 వ తరగతిలో 40 సీట్లు,7 వ తరగతిలో 20 సీట్లు, (ఇంటర్మీడియట్) 11వ తరగతి కంప్యూటర్ సైన్స్ కోర్సు నందు 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. తమ కళాశాలలో అర్హులైన ఉపాధ్యాయ, అధ్యాపక బృందం కలదని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు,యూనిఫామ్ అందజేయబడుతుందని, అదేవిధంగా కంప్యూటర్, క్రాఫ్ట్ విద్య, ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్పబడునని,మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించబడుతుందని మండల పరిధిలోని తల్లిదండ్రులు విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించినట్లయితే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని తెలియజేశారు.

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శిపులి రాఖి




**కోదాడ( జనంసాక్షి):**
కోదాడ పట్టణంలోని కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ లో ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశం అన్నారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి మాట్లాడుతూ 2026-27విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల పేరుతోఫీజులను ఎటువంటి అడ్మిషన్లు నిర్వహిస్తున్నటువంటి వస్తువులుకొత్త బోర్డులు వెలిశాయని, పట్టణంలో,గ్రామాలలో తిరుగుతూ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఎటువంటి వసతులు చూపించకుండా బ్రోచర్లో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల దగ్గర వాళ్ళ అమాయకత్వం ఆసరా చేసుకొని ముందుగా వేల రూపాయలు కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత యధేచ్ఛగా అడ్మిషన్లు జరుగుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ముందస్తుగా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల అడ్మిషన్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే ముడుపులు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు మహేష్, నవీన్, వినయ్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మన గుడి-మన వ్యాపారం పేరుతో నిరసన

**యాదగిరిగుట్ట మే 20 (జనంసాక్షి)**
యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కొండపైన దుకాణాల వర్తక సంఘాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగింది యాదాద్రి పరిరక్షణ కమిటీ. కొండపైన కొబ్బరికాయలు అమ్ముతూ నిరసన వ్యక్తం చేశారు యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులు. వర్తక సంఘం పేరుతో నడుపుతున్న దుకాణాలను రద్దు చేసి టెండర్లు ద్వారా దుకాణాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. మన గుడి-మన వ్యాపారం పేరుతో నిరసన చేశారు యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులు. కొండపైన కొబ్బరికాయలు అమ్ముతూ నిరసన దిగిన యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు పోలీసులు. పలువురిని ముందస్తు అరెస్ట్ చేశారు పోలీసులు. ఆలయ అభివృద్ధి సమయంలో కొండపైన తొలగించిన దుకాణాలను వర్తక సంఘం పేరుతో ఏర్పాటు చేసుకొని కొన్ని సంవత్సరాలుగా టెండర్లు వేయకుండా రెన్యూవల్ చేయడాన్ని నిరసిస్తుంది యాదాద్రి పరిరక్షణ కమిటీ.

# శంకుస్థాపన చేసి వదిలివేసిన బిటీ రోడ్డు పనులు



**అడ్డగూడూర్/మే 19(జనం సాక్షి)**
అడ్డగూడూరు మండలం మానాయికుంట ఎక్స్ రోడ్ వద్ద గురజాల నుండి జానకిపురం వరకు శంకుస్థాపన చేసి వదిలివేసిన బిటీ రోడ్డు పనులు ప్రారంభించి తొందరగా రోడ్డు వేసి నకిరేకల్ టు మోత్కూర్ వయా అడ్డగూడూర్ రూట్లో బస్సు నడిపించాలని ఏఐఎస్ఎఫ్ వీ జె ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సొంత మండలం అడ్డగూడూరు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ సొంత మండలం శాలిగౌరారం మూడు జిల్లాలను అనుసంధానం చేసే ఈ రహదారి పనులు నిలిచిపోవడం తో ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రోడ్డు గుంతలు గుంతలుగా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఎంపీ చొరవ తీసుకొని రోడ్డు పనులు పూర్తి చేసి మోత్కూర్ టు నకిరేకల్ వయా అడ్డ గూడూర్ రూట్ లో బస్సు నడిపించాలని కోరారు వి జి ఎస్ ఓయూ అధ్యక్షులు చెరుకు శివరాజ్ మాట్లాడుతూ ఇప్పటికైనా రోడ్డు పనులు పూర్తి చేయకపోతే విడతల వారీగా వెల్దేవి - గట్టు సింగారం మానాయికుంట గ్రామాల ప్రజలను ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ వి నాయకులు మేడబోయిన రాజు ,బోయినపల్లి అఖిల్ మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్ ఉప్పల వంశీ, నిఖిల్, వి జె ఎస్ నాయకులు నాని, శశికాంత్, గ్రామస్తులు సత్తయ్య విజయ్ కుమార్ బాబు లచ్చయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**మండల అధ్యక్షులుగా చట్టు వెంకటేశ్వర్లు**

**ప్రధాన కార్యదర్శిగా షేక్ జానీ**



**పెన్ పహాడ్ , మే 20(జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం ఫెర్టిలైజర్స్ ఑ పెస్టిసైడ్స్ మండల డీలర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చట్టు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా షేక్ జాని, ఉపాధ్యక్షులుగా జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు ప్రకటించారు. అలాగే కోశాధికారిగా బిట్టు హరీష్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జె. అభినవ్, పి. ఆంజనేయులు, పి. కార్తీక్, జి. సంతోష్, సతీష్, గోవర్ధన్, జె. వెంకటేశ్వర్లు తదితర డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు తోటి డీలర్లు అభినందనలు తెలిపారు...

# సమ సమాజానికి తెలంగాణ ప్రజానాట్య మండలి అవసరం

**ఆలేరు మే 20 (జనంసాక్షి):**
అంతరాలు లేని సమసమాజ స్థాపన తెలంగాణ ప్రజానాట్యమండలి లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ప్రజానాట్యమండలి 3వ మహాసభలు ఆలేరు మండల కేంద్రంలోని దినేష్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 1943 మే 25న బొంబాయి నగరంలో పురుడుబోసుకుని ప్రజానాట్యమండలి దేశ స్వతంత్ర ఉద్యమం నుంచి మొదలుకొని నైజాం నవాబు గోరి కట్టే వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఆ తరువాత మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఇలా అనేక చారిత్రక పోరాటాలలో తన పాత్ర పోషించారు మూఢ నమ్మకాలు వివక్షత మత ఉన్మాదం కుల ఉన్మాదానికి చరమగీతం పాడాలని చైతన్యవంతమైన పాటలను ప్రజలను చైతన్యం చేసి చారిత్ర ప్రజానాట్యమండలికి ఉందని అన్నారు ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న నేటి కళాకారులు సమస్యల ఒడిలోనే ఉన్నారు అనేకమంది పేద కళాకారులు జీవనం కష్టంగా ఉందన్నారు పేద కళాకారుల పైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సాధించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు అంతరించి పోతున్న జానపదాలు గ్రామీణ సాహిత్యాన్ని బ్రతికించు కోవాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు సమాజంలోని అన్ని రంగాలలో ఉన్న కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అందించడంతోపాటు వారిని ఆదుకొనుటకు పెన్షన్ ఇవ్వాలని కోరారు ఇండియన్ పీపుల్ థియేటర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం మే 25 ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజానాట్యమండలి 4వ రాష్ట్ర మహాసభలు మే 25 26వ తేదీలలో రెండు రోజులపాటు హైదరాబాద్ నగరంలో జరగనున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయడానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున కళాకారులు కవులు తరలిరావాలని పిలుపునిచ్చారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పాటలు పాడుతున్నారని సాంస్కృతిక సాంప్రదాయాలను సామాజిక స్పృహ కలిగించే పాటలు పాడుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారని అంతరించిపోయే జానపద కలరూపాయలను కనుమరుగవుతున్నాయని వాటిని కాపాడుకుందాం వీటి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది అన్నారు ప్రజా కళాకారులు కొంతమంది మాత్రమే ఉంటారని కల కల కోసం కాదని కల ప్రజల కోసమని పాడే కళాకారుల ప్రజానాట్య మండలి వారు అన్నారు జిల్లాలో




అనేకమంది కళాకారులు ఉపాధి అవకాశాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జానపద యక్ష ఒగ్గు బుర్రకథ వీధి భాగోతం కళాకారుల బతుకులు దుర్భరంగా ఉన్నాయని ప్రభుత్వం వారిని గుర్తించాలని ఆదుకోవాలని పెన్షన్ గుర్తింపు కార్డులను ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలని కోరారు మహాసభలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కార్యదర్శులను పాల్గొన్నారు అధ్యక్షులు బుష్పాక నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ జిల్లా పార్టీ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి సహాయ కార్యదర్శిలు బొలగాని సత్యనారాయణ చెడ చంద్రయ్య రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ కలకుంట్ల సంజీవ ఇంజ హేమలత కట్ల యాదగిరి పోతు ప్రవీణ్ ఆలేరు మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య మండల కార్యవర్గ సభ్యులు కందుల మధు టౌన్ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు సోమ నరసయ్య పల్లె గోపాల్ రెడ్డి చౌదరి కన్నె మనోహర మూల పోషయ కందుకూరి వెంకన్న శేఖర్ రెడ్డి దుపెల్లి సరిత చింతల రామ జ్యోతి అండాలు సుగుణమ్మ కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.